- నేడు, రేపు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
- హెచ్‌ఐవీకి విరుగుడు ఇంజెక్షన్ వచ్చేసింది!
- రూ.2500తో వందలాదిమందికి టోకరా
- కశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్.. ఆరుగురు హతం
- 'రీ నీట్'పై నేడు సుప్రీంకోర్టులో విచారణ

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 8.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 13 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

సోమవారం, సూర్యోదయం: 5-48, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: తదియ పూర్తి. నక్షత్రం: పుష్యమి ఉదయం 6-02 వరకు, తదుపరి ఆశ్లేష. వర్జ్యం: రాత్రి 7-50 నుంచి రాత్రి 2-06 వరకు. రాహుకాలం: రాత్రి 7-50 నుంచి రాత్రి 9-32 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 7-26 నుంచి ఉదయం 9-04 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- రైతు కుటుంబానికి బీఆర్‌ఎస్ సాయం!



ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరులో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు నిరంజన్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమల్‌రాజు, రాకేశ్‌రెడ్డి తదితరులు

- నిందితుడికి డిప్యూటీ సీఎం సంఘీభావం!!



ప్రభాకర్ ఆత్మహత్య కేసులో నిందితుడైన కిశోర్ ఇంట్లో సమావేశం అనంతరం బయటకు వస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# ఇదేనా కాంగ్రెస్ న్యాయం?

**అన్నదాతల ఉసురు తీస్తున్న రేవంత్ సర్కార్**

**అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభాకర్ ఆత్మహత్య**

**రైతుకు అన్యాయంచేస్తే అగ్గిపుట్టిస్తం: బీఆర్‌ఎస్**


- ప్రభాకర్ కుటుంబానికి అండగా నిలుస్తం
- పల్లా, నిరంజన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతల భరోసా
- రైతు మృతిపై సమగ్ర విచారణకు డిమాండ్
- బాధిత కుటుంబానికి రూ. 2 లక్షలు అందజేత

**'నమస్తే' కథనంతో కదలిన ప్రభుత్వం**

**రైతు కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ**

**నిందితుడి ఇంట్లో భట్టి మీటింగ్‌పై వివాదం** › 10

- బలిపీఠంపై రైతు..




## 24 గంటల్లో నలుగురు అన్నదాతల ఆత్మహత్య

సాగు సాగకపోవడంతో అప్పుల పాలు

రుణభారంతో ముగ్గురు రైతులు, భూసమస్యతో మరొకరు బలవన్మరణం

ఆత్మహత్యకు యత్నించిన మరో ఇద్దరు › 12

*ఒకవైపు సాగు సాగక, మరోవైపు సర్కారు భరోసా కానరాక రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు. 24గంటల్లో నలుగురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. కొత్తగూడెం, వరంగల్, జనగామ జిల్లాల్లో నలుగురు రైతులు ఆత్మహత్యకు పాల్పడగా, మరో ఇద్దరు మృత్యువుతో పోరాడుతున్నారు.*

## ఆటోడ్రైవర్ బలవన్మరణం

మిర్యాలగూడలో రైలుకింద పడి ఆత్మహత్య

ఫ్రీబస్సుతో ఆటో నడవక ఆర్థిక సమస్యలు



ఇంజినీరింగ్ సీట్లు

**98,296**

కన్వీనర్ కోటాలో 70,307

మేనేజ్‌మెంట్‌లో 27,989

13తో ముగియనున్న 'ఎప్‌సెట్' వెరిఫికేషన్

19లోపు మొదటి విడత సీట్ల కేటాయింపు › 9



## చార్‌ధామ్ యాత్రకు బ్రేక్

ఉత్తరాఖండ్ వర్షాలతో తాత్కాలికంగా నిలిపివేత › 7

కొండ చరియలు పడటంతో రాకపోకలకు అంతరాయం



## ఆలస్యంగా నిద్రిస్తే మానసిక ఒత్తిడి

అనారోగ్య సమస్యలకూ దారితీసే ప్రమాదం › 7

ప్రవర్తనపైనా ప్రభావం

స్టాన్‌ఫర్డ్ పరిశోధనలో వెల్లడి

## మంత్రులకు కొత్త ల్యాండ్ క్రూజర్లు

ఒక్కొక్కటిగా కేటాయింపు!

ప్రజాప్రతినిధుల రక్షణ కోసమే తీసుకున్న నాటి ప్రభుత్వం › 10

నాడు తిట్టి.. నేడు వాడకం

# గ్రూప్-1 ఫలితాలు విడుదల

## 1:50 ప్రకారమే మెయిన్స్‌కు ఎంపిక.. కొత్తగా షార్ట్‌ఫాల్ విధానం

## మొత్తం 563 పోస్టులకు 31,382 మంది అభ్యర్థులకు అవకాశం

- **ఫలితాలతోనే తుది కీ విడుదల చేసిన టీజీపీఎస్సీ**
- **ఫైనల్ కీలో 2 ప్రశ్నల తొలగింపు.. మరొకటి మార్పు**

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను ఆదివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసింది. రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీ కోసం జూన్ 9న 31 జిల్లాల్లో నిర్వహించిన ఈ పరీక్షలో 1:50 నిష్పత్తి ప్రకారమే అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేశారు. దీని ప్రకారం 28,150 మందికే మెయిన్స్ రాసే అవకాశం ఉంటుంది. ఈసారి షార్ట్‌ఫాల్ విధానం అమలు చేయడంతో మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. 3,232 మందిని అదనంగా ఎంపిక చేయడంతో 1:57 నిష్పత్తిలో అభ్యర్థులకు అవకాశం దక్కిందని అధికారులు చెప్తున్నారు. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ల వివరాల జాబితాను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రిలిమినరీ ఫలితాలకు సంబంధించిన కటాఫ్ మార్కుల వివరాలు త్వరలో అప్‌లోడ్ చేస్తామని టీజీపీఎస్సీ సెక్రటరీ తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగానే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు పాత 10 జిల్లాల వారీగా నిర్వహిస్తామని, అందుకోసం అన్నిరకాల › 2వ పేజీలో



## 15న సెక్రటేరియట్ ముట్టడి

నిరుద్యోగులను నిలువునా వంచించిన కాంగ్రెస్ సర్కారు

పాలన వదిలి ఎమ్మెల్యేల కొనుగోలులో సీఎం బిజీ

1:100 అని చెప్పి మోసం చేస్తరా?: రాజారాంయాదవ్

హామీల అమలులో ప్రభుత్వం విఫలం: కృష్ణయ్య › 2

## రగులుతున్న నిరుద్యోగులు

డిమాండ్లను పట్టించుకోని ప్రభుత్వం

సర్కారు తీరుపై భగ్గుమన్న అభ్యర్థులు

1:100 హామీని విస్మరించి గ్రూప్-1 ఫలితాల వెల్లడిపై ఆగ్రహం

గవర్నర్‌కు ఫిర్యాదు చేసేందుకు రెడీ

'చలో ఢిల్లీ' చేపడతామని హెచ్చరిక

ఎన్నికల్లో మాటిచ్చిన రాహుల్, ప్రియాంకల నిలదీతకు యోచన › 2

డీఎస్సీ 3 నెలలు వాయిదా కోరుతూ నేడు విద్యాశాఖ కార్యాలయం ముట్టడి



# గురుకులాల్లో ప్రమోషన్ల రచ్చ!

- సీనియర్లను పక్కకునెట్టి జూనియర్లకు పదోన్నతులు, బదిలీలు!
- సబార్డినేట్ రూల్స్‌కు విరుద్ధమంటున్న ఉపాధ్యాయ సంఘాలు

హైదరాబాద్, జూలై7 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో తాజాగా చేపట్టిన ప్రమోషన్లు, బదిలీల అంశం కొత్త రచ్చకు తెరలేపింది. సబార్డినేట్ రూల్స్‌కు వ్యతిరేకంగా ప్రమోషన్స్ కల్పిస్తున్నారని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. స్టేట్ అండ్ సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 1996కు భిన్నంగా సీనియార్టీ లిస్టులు తయారు చేయడమేంటని ఆయా సంఘాలు నిలదీస్తున్నాయి. వెంటనే నిబంధనల మేరకు ప్రమోషన్లు చేపట్టాలని, కామన్ సీనియార్టీ › 9వ పేజీలో

## సర్కారు చదువు సర్వనాశనం



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సహా అన్నీ కొరతే

విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దే ఉన్నా పట్టింపులేదు › 3

మన ఊరు-మన బడి, సీఎం బ్రేక్‌ఫాస్ట్ కొనసాగించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ

## బీఆర్‌ఎస్ పథకాలతో నేటికీ ఫలితాలు

దేశంలో మురుగునీటిని 100 శాతం శుద్ధిచేస్తున్న ఏకైక నగరంగా హైదరాబాద్

పదేండ్ల మా ప్రయత్నం వృథాపోలేదు

తలసరి ఆదాయంలో రాష్ట్రం నంబర్-1

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, జూలై 7(నమస్తే తెలంగాణ): తాము అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన పథకాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా ఫలితాలనిస్తున్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు. 'మా ప్రభుత్వ ప్రయత్నాలు, ప్రణాళికలు ఫలితాలిస్తున్నాయని తెలిపేందుకు సంతోషంగా, గర్వంగా ఉన్నది. దాదాపు 2000 ఎంఎల్‌డీ › 3వ పేజీలో



## గుజరాత్‌ను మించి తెలంగాణ అభివృద్ధి

### దశాబ్దకాలంలో అనూహ్య ప్రగతి

- తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్
- విభజన సమయంలో ఏపీ, తెలంగాణ మధ్య తలసరి ఆదాయంలో 35 శాతం వ్యత్యాసం
- పదేండ్లలో 44 శాతానికి పెరిగిన అంతరం › 12
- తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తెస్తాం
- రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కండ్లు
- ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో టీటీడీపీ నేతలతో బాబు

## 'ప్రజాపాలనా? రెడ్డి పాలనా?'

**అంతా రెడ్ల చేతుల్లోనే అధికారం అంటూ వాట్సాప్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోస్ట్.. ఆ తర్వాత డిలీట్**

**రేవంత్‌రెడ్డి సామాజికవర్గంపై సంచలనం రేపుతున్న పోస్ట్**

**ముఖ్యమంత్రి సొంత జిల్లాలో బీసీ ఎమ్మెల్యే ధిక్కార స్వరం?**



మహబూబ్‌నగర్, జూలై 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు జోరందుకుంటున్న వేళ.. సొంత పార్టీలో కుంపటి రగిలింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సొంత జిల్లా ఎమ్మెల్యేనే తిరుగుబావుటా ఎగురవేశారు. 'ఇది ప్రజాపాలనా? రెడ్డి పాలనా..? ఎవరి చేతుల్లోకి వెళ్లిపోయిందిరో తెలంగాణ' అంటూ ఓ బీసీ ఎమ్మెల్యే వాట్సాప్‌లో చేసిన పోస్టులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కలకలం › 10వ పేజీలో



మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నారక్కపేట జాతీయ రహదారిపై బైఠాయించిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, దళితసంఘాల నాయకులు

# కులవివక్ష, వేధింపులకు దళిత ఎస్సై బలి

**అవమానాలు తట్టుకోలేక శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం**

**చావుబతుకుల్లో కొట్టుమిట్టాడి చివరికి మృత్యువాత**

**ఉన్నతాధికారి, సిబ్బంది వేధింపులపై మరణ వాంగ్మూలం**

**మృతదేహంతో కుటుంబం, దళిత సంఘాల ఆందోళన**

**నారక్కపేటలో ఎన్‌హెచ్‌పై 3 గంటలపాటు రాస్తారోకో**

**దోషులను కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు**

**అల్లుడి మరణవార్త విని గుండెపోటుతో మేనత్త మృతి**



నల్లబెల్లి/అశ్వారావుపేట, జూలై 7 : కుల వివక్ష, ఉన్నతాధికారులు, సిబ్బంది వేధింపులకు ఓ ఎస్సై బలయ్యాడు. ఎన్నో రోజులుగా ఎదురవుతున్న అవమానాలు భరించలేక జూన్ 30న పురుగుల మందు తాగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్, హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. కిందిస్థాయి సిబ్బంది, ఉన్నతాధికారుల నుంచి తాను ఎదుర్కొన్న వేధింపులను మరణవాంగ్మూలంలో వివరించగా ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కాగా, సిబ్బందితోపాటు సీఐ జితేందర్‌రెడ్డి వేధింపుల వల్లే తన భర్త శ్రీనివాస్ ఆత్మహత్య › 3వ పేజీలో

# సీపీఎస్ రద్దుకు ఉద్యోగుల పోరుబాట

కార్యాచరణకు సిద్ధమవుతున్న సంఘాలు

సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ

అందలమెక్కి ఏడు నెలలైనా చర్యలు శూన్యం

మోసపోయామన్న భావనలో ఉద్యోగులు

సర్కారుతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం



*సీపీఎస్‌ను రద్దుచేస్తామని ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. పలుమార్లు మంత్రులను కలిసి సీపీఎస్‌ను రద్దుచేయాలని కోరాం. జీవో-317, సీపీఎస్ సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవి కావు. కానీ, ప్రభుత్వం చొరవ తీసుకుని వీలైనంత త్వరగా సీపీఎస్‌ను రద్దుచేయాలి.*

*- ఏలూరి శ్రీనివాసరావు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు*

హైదరాబాద్, జూలై 7 (నమస్తే తెలంగాణ): 'ప్రస్తుతం ఉన్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేస్తాం' ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో అభయహస్తం కింద ఇచ్చిన గ్యారెంటీ. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కనీసం సీపీఎస్ రద్దు ఊసే ఎత్తకపోవడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ తమను మోసం చేసిందన్న భావన ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్నది. తాజా › 2వ పేజీలో